## కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి

- బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో మంత్రి జూపల్లి


కొల్లాపూర్‌లో మాట్లాడుతున్నమ ంత్రిజూ పల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఏప్రిల్ 1: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం పట్టణంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్‌కమిటీ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ లబ్ధి పొందేందుకు పంటలు ఎండిపోయాయంటూ జిల్లా పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఏం చేశారని బీఆర్ఎస్ నాయకులు ఇవాళ ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్‌ను దుర్మార్గుడన్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు ఆయన పంచనే చేరాడని, ప్రవీన్‌కుమార్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి, మాజీ ఎంపీ మంద జగన్నాథం, మాజీమంత్రి చిత్త రంజన్‌దాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, డాక్టర్ పగిడాలశ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

### బీఎల్‌ఏలు కీలకంగా పనిచేయాలి

అచ్చంపేట/ అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 1: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా బీఎల్‌ఏలు(బూత్ లెవల్ ఏజెంట్లు) మరింత కీలకంగా పనిచేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి,మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం అచ్చంపేటలోని ఏసీఆర్‌గార్డెన్‌లో అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల బీఎల్‌ఏల శిక్షణ తరగతులు నిర్వహించారు. సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ బీఎల్‌ఏల శ్రమ ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందన్నారు. అనంతరం మాజీ ఎంపీ మల్లురవి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నుంచి మరోసారి బరిలో నిలుస్తున్నానని ఆదరించి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, నారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ జగదీశ్వరరావు, మాజీ ఎంపీ మంద జగన్నాథం, మాజీ మంత్రి చిత్త రంజన్ రావు, నాయకులు రాజేందర్, గోపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, మోపతయ్య, ప్రతాప్ రెడ్డి, మంత్రియానాయక్, వెంకట్‌రెడ్డి, ఎల్లయ్యయాదవ్, కాశన్నయాదవ్, గౌరిశంకర్, వెంకటయ్య పాల్గొన్నారు.

# నీటిఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



వీసీలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిశా ంతికుమారి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 1: ప్రస్తుత వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వరిధాన్యం కొనుగోలు, వేసవి ఉష్ణోగ్రతలు, తాగునీటి సరఫరా ప్రణాళిక, పాఠశాల నిర్వాహణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ నుంచి కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, సంబంధిత అధికారులు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వేసవిలో నీటిఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, నాలుగు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులతో మాట్లాడుతూ వేసవిలో జిలాలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నా పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు నిర్వహించాలని లేదా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని పేర్కొన్నారు. తాగునీరు వృథా పోకుండా ఎంపీవోలు, కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని, మండలాలు, హ్యాబిటేషన్ సెంటర్లలో నీటిఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. పైప్‌లైన్ లేని చెంచుగూడాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించాలన్నారు. గ్రామాల్లోని ఓహెచ్‌ఆర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి వ్యాధులను నివారించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నీటి పంపులు, బోరుబావుల మరమ్మతు పనులు పూర్తి చేయాలని, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద తాగునీటి సరఫరా కోసం చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. నాలుగు రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని, ధాన్యం తూకంలో పారదర్శకత ఉండాలన్నారు. రైతులు సైతం నిబంధనల మేరకు తమ ధాన్యానికి మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు సుధాకర్‌లాల్, రవికుమార్, మిషన్ భగీరథ ఈఈలు సుధాకర్‌సింగ్, శ్రీధర్‌రావు, డీఈవో గోవిందరాజులు, డీఎస్‌వో స్వామికుమార్, సివిల్ సప్లయ్ డీఎం బాలరాజు, మార్కెటింగ్ అధికారిణి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం ఓటు నమోదుకు కృషి

- స్వీప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి
- అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్


మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ కుమార్‌దీపక్,హా జరైన అధికారులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 1: వందశాతం ఓటు నమోదు చేసేందుకు కృషి చేయాలని, ఇందుకు స్వీప్ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన సోమవారం స్వీప్ కోర్ కమిటీపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో స్వీప్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, యువత వందశాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా 18ఏండ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేయించాలని, పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖలు ఓటింగ్ శాతం పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటు హక్కుపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఓటు హక్కుపై అవగాహన కల్పించే విధంగా ప్రసారాలు చేయవచ్చన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. హైస్కూల్, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఓటు హక్కు గురించి మెసేజ్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్వీప్ ప్రోగ్రాం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందని, దానిని అధిగమించే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోనూ ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి కూడలి వద్ద ఓటు హక్కు గురించి ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేషు, జిల్లా పరిషత్ కార్య నిర్వాహణాధికారి దేవసహాయం, డీఈవో గోవిందరాజులు, డీపీవో కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాధాకృష్ణ


బాధ్యతలుచేప ట్టినఅధ్య క్షుడినిస న్మానిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 1 : రాష్ట్ర బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ అసోసియేషన్‌కు నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త కమిటీ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా కొలువుదీరింది. నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వీ రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడిగా వీ.రఘునాథ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పర్వత్‌రెడ్డితో పాటు నూతన కమిటీ బాధ్యతలు చేపట్టింది. కొత్త కమిటీని సీనియర్, జూనియర్ న్యాయవాదులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్వకుర్తి అధ్యక్షుడిగా వెంకటరమణ


బార్ అసోసియేషన్‌నూ తన కార్యవర్గం

కల్వకుర్తి, ఏప్రిల్ 1: కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోట్ల వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కల్వకుర్తి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో గల సమావేశ మందిరంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. సీనియర్ న్యాయవాది వెంకట్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉపాధ్యక్షుడిగా కొర్ర మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్‌రాజ్, సంయుక్త కార్యదర్శిగా ఆంజనేయులు, కోశాధికారిగా మల్లేశ్‌యాదవ్, ప్రశాంత్, ప్రెస్ కార్యదర్శిగా రాంగోపాల్‌ను ఎన్నుకున్నారు. అనంతరం పదవీ ప్రమాణం చేయించి, సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, లక్ష్మీనారాయణ, జమీల్, వెంకటేశ్, నాగరాజు, నరేందర్‌రెడ్డి, నిరంజన్, జయంత్, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

## ఇద్దరు బైండోవర్

తిమ్మాజిపేట, ఏప్రిల్ 1 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తిమ్మాజిపేట మండలం పుల్లగిరికి చెందిన ఇద్దరు పాత నేరస్తులను బైండోవర్ చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం వారిని తాసీల్దార్ ముందు హాజరుపర్చినట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే గెలుపు

వంగూరు, ఏప్రిల్ 1: ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నేత నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్‌ఎస్ మండల నాయకులు అంజి, సైదులు, తిరుపతయ్య సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. అధికార కాంగ్రెస్ పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కొనుగోలు చేసేందుకు ఎక్కువ మొత్తంలో నిధులు వెచ్చించిందన్నారు. వారెన్ని ప్రలోభాలకు తెర లేపినా బీఆర్‌ఎస్ గెలుపును అడ్డుకోలేరని అన్నారు.

## రెండు గుడిసెలు దగ్ధం

- ఐదు మూగజీవాలు సజీవదహనం
- రూ.3.50 లక్షల ఆస్తినష్టం


షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన గుడిసె

కోడేరు, ఏప్రిల్ 1 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమై ఐదు మూగ జీవాలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని నాగులపల్లితండాలో సోమవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల వివరాల ప్రకారం నాగులపల్లితండాకు చెందిన రాత్లావత్ చంద్రునాయక్ రెండు గుడిసెలు ఏర్పాటు చేసుకొని ఒకదాంట్లో నివాసం ఉంటూ మరో గుడిసెలో మేకలు, కోళ్లు, వ్యవసాయ పనిముట్లు పెట్టుకొన్నాడు. గుడిసెకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కనెక్షన్ తీసుకోగా వాటి నుంచి ఏర్పడిన షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఐదు మేకలు సజీవ దహనం కాగా మరో గుడిసెలో ఉన్న రూ.5వేల నగదుతోపాటు 38 తులాల వెండి, రెండు తులాల బంగారం, 9 క్వింటాళ్ల బియ్యం, పాసుబుక్కులు, వంటసామగ్రి పూర్తిగా కాలిపోయి నిరాశ్రయులుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్‌ఐ జంబులయ్య వెంటనే తండాకు చేరుకొని పంచనామా నిర్వహించారు. ఈ ప్రమాదంలో రూ.3.50లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## వేటగాళ్లపై కేసు నమోదు


మన్ననూర్ అటవీ సంపదను రవాణా చేస్తున్న వ్యక్తులతో సిబ్బంది

అమ్రాబాద్, ఏప్రిల్ 1: అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో అక్రమంగా అడవిలోకి ప్రవేశించి అడవి సంపదను కొల్లగొడుతూ వన్యప్రాణులను వేటాడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. అటవీశాఖ డిప్యూటీ ఆర్‌ఎఫ్‌వో రవికుమార్ కథనం ప్రకారం.. మండలంలోని మన్ననూర్ అటవీ ప్రాంతంలో వ్యూ పాయిం ట్ సమీపంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా అడవిలో సంచరిస్తూ వన్య ప్రాణులను వేటాడానికి ఉచ్చులు బిగిస్తున్న అచ్చంపేట బాణాల గ్రామానికి చెందిన ఇద్దరు రామావత్ బాల్య, రాత్తావత్ బిక్య పట్టుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా వారు అతి విలువైన అడవి సంపద టేకు కలపను అక్రమంగా నరికి రవాణా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టబడిన ఇద్దరిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు మధుసూదన్, రవికుమార్, బేస్ క్యాంపు వాచర్లు, ఫైర్ వాచర్లు పాల్గొన్నారు.

## 3న పాలిసెట్ అర్హత పరీక్ష

కొల్లాపూర్, ఏప్రిల్ 1: పదో తరగతి పరీక్షలు రాసిన పేద విద్యార్థుల కోసం ఈనెల 3న ఉదయం 9గంటలకు కొల్లాపూర్‌లో పాలిసెట్ ఉచిత కోచింగ్ కోసం అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు సాయిమేధ కోచింగ్ సెంటర్ కోఠి, హైదారాబాద్ డైరెక్టర్ శశికాంత్ వాల్మీకి సోమవారం ప్రకటనలో తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **FAREEDA BEGUM** W/o **ABDUL RAHMAN**, R/o H.No. 8-5-TE0001,Teachers Colony, Near Water Tank, Mahabubnagar Dist, my old name is **FARIDA BEGUM** W/o **MOHAMMED ABDUL RAHMAN.** I have changed name as **FAREEDA BEGUM** W/o **ABDUL RAHMAN**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

### వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 1 : వేసవి వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ ప్రభావాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజినీర్లు, మండల ప్రత్యేకాధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు ఏండ్లలోపు పిల్లలు, 60 సంవత్సరాల పెద్దలు, వృద్ధులు ప్రజలు అవసరమైతే తప్పా బయటకు రావద్దన్నారు. ఉపాధి కూలీలు మధ్యాహ్నం 12గంటలోపు పనులు పూర్తి చేసుకోవాలని, ఏప్రిల్, మే వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, 12నుంచి నాలుగు గంటల వరకు బయట తిరగవద్దన్నారు. వాటర్ ఎక్కువగా తీసుకోవాలని, ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, ఏపీఎం, పీవోలకు ఫీల్డ్ సిబ్బందికి తగిన శిక్షన ఇవ్వాలని, పట్టణాల్లో, గ్రామాల్లో సన్ స్ట్రోక్ పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో ఆయా శాఖాల అధికారులు ఉన్నారు.

### ఓటు వినియోగంపై కూలీలకు అవగాహన

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 1 : ప్రతి ఓటరు ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో బాలచందర్ సృజన్ అన్నారు. మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న చోట సోమవారం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం వారు చేస్తున్న పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

### ఎస్పీ ప్రజావాణికి 14 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 1: జిల్లా కేంద్రంలోని పోలీస్ ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వా రా 14 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు ఫిర్యాదుల పరిష్కరించాలని ఆదేశించారు.

### 'తాగునీటి సమస్య రానివ్వొద్దు'

కల్వకుర్తిరూరల్, ఏప్రిల్ 1: తాగునీటి సమస్య రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి డీఎల్‌పీవో శ్యాంసుందర్ సూచించారు. సోమవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామాన్ని డీఎల్‌పీవో శ్యాంసుందర్, ఎంపీవో దేవేందర్‌తో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అక్కడే పరిష్కరించాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.

# లింగ నిర్ధారణకు పాల్పడితే కేసులు

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 1 : లింగ నిర్ధారణకు పాల్పడితే కేసులు తప్పవని, యాక్ట్‌ను అతిక్రమిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఉదయ్‌కుమార్ హెచ్చరించారు. లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు అందరూ కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐడీవోసీ సమావేశ మందిరంలో పీసీ ఎన్డీటీ జిల్లా లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ జిల్లా స్థాయి కమిటీపై వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై చట్ట పరమైన శిక్షలు అమలు చేయాలన్నారు. ప్రైవేట్ దవాఖానల్లో స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు జరుగకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీల శాతం పెంచాలన్నారు. జిల్లాలో సిజేరియన్లు 80 శాతానికి పైగానే జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్లపై వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్ రావు, ప్రైవేట్, ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు : డీఈవో


హెచ్‌ఎంబ లరామకృష్ణారావుద ంపతులనుస న్మానిస్తున్న డీఈవో గోవిందరాజులు

పెంట్లవెల్లి, ఏప్రిల్ 1: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని నాగర్‌కర్నూల్ డీఈవో గోవిందరాజులు అన్నారు. పెంట్లవెల్లిలోని జెడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలరామకృష్ణారావు పదవీ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. బలరామకృష్ణారావు 35 ఏండ్లు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని అన్నారు. తను చదువుకున్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టడం, అదే పాఠశాలలో పదవీ విరమణ పొందడం గర్వకారణమని అన్నారు. అనంతరం బలరామకృష్ణారావు దంపతులను డీఈవో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సంఘ సేవకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, నరసింహ, అర్జున్‌గౌడ్, రామకృష్ణ, పీఆర్‌టీ యూ టీఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలనువిధు ల్లోకితీసు కోవాలి


కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో డీటీకి వినతి పత్రంఅం దజేస్తున్నసీ ఐటీయూ నాయకుడుఈశ్వర్

కొల్లాపూర్, ఏప్రిల్ 1: మండలంలోని చింతలపల్లిలో అంగన్‌వాడీ టీచర్లు భారతి, సుగుణను అకారణంగా విధుల నుంచి తొలగించారని, వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో డీటీ ప్రభాకర్‌కు అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ ఎలాంటి విచారణ లేకుండా రాజకీయ కక్షతో అక్రమంగా తొలగించారని అన్నారు. మంత్రి జూపల్లికృష్ణారావు జోక్యం చేసుకొని వారిని వెంటనే విధుల్లోకి తీసుకునేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఈశ్వర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ పెంట్లవెల్లి సెక్టార్ అధ్యక్షురాలు రమాదేవి, పద్మ, సువర్ణ, రామచంద్రమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## కూలీలకుక నీసవ సతులుక ల్పించాలి

ఉప్పునుంతల,ఏప్రిల్ 1: ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలోని కంసానిపల్లిలో ఉపాధి కూలీలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు టెంటు, తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ పని చేస్తున్న ప్రదేశంలో అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, రాములు, సాయిలు, సాయిబాబా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులనుస న్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

బిజినేపల్లి, ఏప్రిల్ 1: మండలంలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు చరణ్, రాంచరణ్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన టీవోఈ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు. సోమవారం వీరిని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ విద్యార్థులు గౌలిదొడ్డి, చిలుకూరులో ఇంటర్ చదివేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు.

## ఘనంగా సామూహిక వనభోజనాలు

వంగూరు, ఏప్రిల్ 1: మండలంలోని పలు గ్రామాల్లో వనవాసం కార్యక్రమంలో భాగంగా కుటుంబ సమేతంగా వ్యవసాయ పొలాలకు వెళ్లి సామూహిక భోజనాలు చేశారు. అంతకుముందు గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైనిక్ పాఠశాలకు ఎంపికైన నల్లమల విద్యార్థి


విద్యార్థి తల్లిదండ్రులను శాలువాతో సన్మానిస్తున్న హెచ్‌ఎం నస్రీన్‌బేగం

లింగాల, ఏప్రిల్ 1 : మండలంలోని దత్తారం గ్రామానికి చెందిన లక్ష్మి, సాయిలు దంపతుల కుమారుడు హరీశ్ ఇటీవల వెలువడిన 5వతరగతి సైనిక్ స్కూల్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలోని రుక్మాపూర్ పాఠశాలకు ఎంపికయ్యాడు. దీంతో దత్తారం పాఠశాలలో హెచ్‌ఎం నస్రీన్‌బేగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం విద్యార్థి హరీశ్‌తోపాటు తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం, తోటి విద్యార్థులు,గ్రామస్తులు హరీశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగమ్మ, నిరంజన్, మల్లేశ్, రాములు , కళమ్మ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

తిమ్మాజిపేట, ఏప్రిల్ 1: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ వివరాలను తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. ఎరువులను యాప్ ద్వారానే విక్రయించాలని, రసీదు ఇవ్వాలని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎక్సైజ్ దాడులు : కేసు నమోదు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 1: మండలంలోని మారెడుమాన్‌దిన్నెతండా, చంద్రబండతండా గ్రామాల్లో సోమవారం దాడులు నిర్వహించి 20 నాటుసారా, 1800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీ.ఐ నాగిరెడ్డి తెలిపారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీ.ఐలు వెంకటేశ్వర్‌రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.